## క్లుప్తంగా

### ఘనంగా అగ్ని ప్రతిష్ఠాపనం



విగ్రహాలను పూజలు నిర్వహించేందుకు తీసువెళ్తున్న భక్తులు

**జలుమూరు:** టెక్కలిపాడులోని సీతారామ ఆలయ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా శనివారం అగ్ని ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పూజ కార్యక్రమాలు చేపట్టారు. సోమవారం ఆలయ ప్రతిష్ఠ, సీతారాములు కల్యాణం నిర్వహించనున్నామని నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు.

### దరఖాస్తుల ఆహ్వానం

**కొత్తూరు:** కొత్తూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులు ఈ నెల 19 తేదీ సాయంత్రం ఐదు గంటలు లోగా దరఖాస్తులు చేసుకోవాలని స్థానిక సీడీపీఓ తులాల విమలరాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తూరు మండలంలో గూనభద్ర కాలనీ, నివగాం–3 అంగన్‌వాడీ కేంద్రాలలో వర్కర్స్ ఓసీ అభ్యర్థులకు కేటాయించారు. నీలకంఠాపురం కేంద్రంలో ఖాళీగా ఉన్న ఆయా పోస్టు బీసీ–ఈ కేటగిరికి కేటాయించినట్లు ప్రకటనలో తెలిపారు.

**తిమడాంలో..**

**జలుమూరు:** మండలంలోని తిమడాం గ్రామంలో గల రెండో కేంద్రంలో అంగన్‌వాడీ ఆయా పోస్టుకు దరఖాస్తు చేసుకునుందుకు ఈ నెల 19వ తేదీ ఆఖరు అని సీడీపీఓ సీహెచ్ హైమావతి శనివారం తెలిపారు. బీసీఏ రిజర్వేషన్ ఉన్నవారు, అదే గ్రామంలో నివాసం ఉన్నవారు అర్హులన్నారు.

### ప్రతి నెలా వైద్య పరీక్షలు చేసుకోవాలి



సూచనలిస్తున్న చిన్నరాజులు

**జలుమూరు:** గర్భిణులు, బాలింతలు ప్రతి నెలా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేసుకోవాలని జలుమూరు పీహెచ్‌సీ పర్యవేక్షులు చిన్నరాజులు అన్నారు. టెక్కలిపాడు పంచాయతీ గొల్లపేట అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం గర్భిణులకు నెలవారీ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. ఆరోగ్య కార్యకర్తలు ఉన్నారు.

### పది తప్పిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ఉపాధ్యాయులు

**సరుబుజ్జిలి:** పదో తరగతి పరీక్షలు తప్పిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు కొత్తకోట స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ టి.జయలక్ష్మి తెలిపారు. కాంప్లెక్స్ పరిధిలోని కొత్తకోట, బురిడివలస, వీరమల్లిపేట గ్రామాల్లో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా స్టడీ మెటీరియల్ అందించి, ఎటువంటి అధైర్యానికి గురికావద్దన్నారు. హిందీ ఉపాధ్యాయుడు తాడేల రాజారావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మామిడి రాంబాబు, సిబ్బంది మన్మథరావు, నీరజ పాల్గొన్నారు.


### గుర్రపుడెక్క తొలగింపు



గుర్రపుడెక్క తొలగిస్తున్న ఉపాధి వేతదారులు

**ఎల్.ఎన్.పేట:** మండలంలోని తురకపేట గ్రామంలో ఉన్న తురకవాని చెరువులో శనివారం గుర్రపుడెక్క తొలగింపు పనులు చేపట్టినట్లు ఉపాధి హామీ పథకం ఏపీఓ వి.శ్రీదేవి తెలిపారు. గ్రామ సర్పంచ్ మొదలవలస యోగీశ్వరి సూచనలు మేరకు ఉపాధి పథకం ద్వారా పూర్తి స్థాయిలో గుర్రపుడెక్క తొలగింపు చేస్తున్నట్లు చెప్పారు. రైతులకు ఉపయోగపడేలా ఉపాధి పనులు చేయాలని వేతనదారులకు ఏపీఓ సూచించారు.

### విద్యార్థికి అభినందన



సందీప్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

**సారవకోట:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో 574 మార్కులు సాధించిన జె.సందీప్‌ను శనివారం పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు గొర్రిబంద గ్రామంలోని విద్యార్థి ఇంటికి వెళ్లి సన్మానించారు. హెచ్ఎం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఈ ఏడాది అత్యధిక మార్కులు సాధించారన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని కోరారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే రెడ్డి శాంతి
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన



పొందూరు: సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

**పొందూరు:** మండలంలోని గోకర్నపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది. సంక్షేమాన్ని వివరిస్తూ, సమస్యలు తెలుసుకుంటూ స్పీకర్ తమ్మినేని సీతారాం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్ద ఆత్మీయ స్వాగతం పలికారు. ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాలు గేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. బడుగు, బలహీన వర్గాల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరువ చేయడమే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు. అర్హత ఉండి ఇంకా పథకాలు అందకపోతే సంబంధిత గ్రామ వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి తెలియజేయాలన్నారు. పథకాలు కోసం ఎవరికి ఎటువంటి లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పథకాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ కాలనీలో తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని కోరారు. సర్పంచ్ చింతాడ మాధురి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు చింతాడ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ కిల్లి ఉషారాణి, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ బాడాన సునీల్, నాయకులు బాడాన కృష్ణ, చింతాడ రాజశేఖర్, జీవరత్నం, సంపతిరావు సూర్యనారాయణరావు, సీపాన చిరంజీవులు, నాయనిపాత్రుని శేషగిరిరావు, చింతాడ సురేష్, యతేంద్రకుమార్, కూన తేజేశ్వరరావు, పైడి పోలయ్య పాల్గొన్నారు.

**అమ్మా మీ సమస్యలు చెప్పండి.. జగనన్న పంపాడు..**

**మెళియాపుట్టి:** ప్రజాసంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు వెళుతున్నారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. గ్రామ సచివాలయం పరిధిలోని మండలంలోని వెంకటాపురం, బందపల్లి, ఎగువ బందపల్లి, జంతూరు గ్రామాల్లో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. గిరిజన మహిళలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. కులం, మతం, వర్గం, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అని అన్నారు. నవరత్నాల కరపత్రాలను పంపిణీ చేశారు. అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేశామని, ఇంకా అర్హత ఉన్నవారు ఉంటే సచివాలయాలల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వెంకటాపురం గ్రామంలో పలువురు వృద్ధులు మాట్లాడుతూ.. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన సమయంలో ఆయన బినామీలు తిన్నారు, జగన్ ప్రభుత్వంలో మాలాంటి పేదలందరం కడుపునిండా తింటున్నామన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య, వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు బైపోతు ఉదయ్ కుమార్, మండల కన్వీనర్ పల్లి యోగి, సచివాలయాల కన్వీనర్ల ఇన్‌చార్జి జయముని రావు, శశిభూషణ్‌రావు, పీఏసీఎస్ అధ్యక్షుడు ఉర్లాన బాలరాజు, సర్పంచ్‌లు గూడ వసంతకుమారి, బెజ్జిపల్లి జయమ్మ, ఎంపీడీఓఓ చంద్రకుమారి, తహసీల్దార్ సరోజిని, ఏఓ ధానకర్ణుడు, ఏఈ శ్రీనివాసరావు, ఎంఈఓ దేవేంద్రరావు, ఏపీఎం లలిత, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మెళియాపుట్టి: బందపల్లిలో సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

# పేదలందరికీ ఇళ్లు మంజూరు

- స్పీకర్ తమ్మినేని సీతారాం



మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

**పొందూరు:** అర్హత ఉన్న పేదలందరికీ ఇళ్లు మంజూరు చేయాలని స్పీకర్ తమ్మినేని సీతారం హౌసింగ్, రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సచివాలయం ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు, హౌసింగ్, రెవెన్యూ అధికారులతో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో అదనంగా 3 వేల ఇళ్లకు అనుమతులు వచ్చాయని చెప్పారు. హౌసింగ్, ఇంజినీరింగ్, రెవెన్యూ అధికారుల సమన్వయంతో పనిచేసి త్వరగా నిర్మాణాలు జరిగేలా చూడాలన్నారు. ముందుగా జియో ట్యాగింగ్ చేయడం ద్వారా లబ్ధిదారులకు ప్రయోజకరంగా ఉంటుందన్నారు. ఇళ్ల నిర్మాణాలు వేగవంతమయ్యేలా చూడాలన్నారు. ఇళ్ల నిర్మాణాలు అవసరంలేని వారిని గుర్తించి వారి స్థానంలో కొత్తవారికి అవకాశం కల్పించాలన్నారు. అధికారులు ఆ దిశగా ఎందుకు చర్యలు చేపట్టలేదని ప్రశ్నించారు. జగనన్న ఇచ్చిన స్థలాలు ఎంతో అనుకూలంగా ఉండటంతో పలువురు లబ్ధిదారులు నిర్మాణాలు చేపడుతున్నారని, అధికారులు జీయోట్యాగ్ చేయని కారణంగా పట్టాదారులకు బిల్లులు రావడం లేదని జెడ్పీటీసీ లోలుగు కాంతారావు స్పీకర్ దృష్టికి తెచ్చారు. హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్లు సరిగ్గా పనిచేయడం లేదని, వారికి నచ్చిన వారికి ఒకలా, నచ్చని వారికి మరోలా వ్యవహరిస్తున్నారన్నారు. హౌసింగ్, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా లబ్ధిదారులకు న్యాయం జరగటం లేదని వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్ అన్నారు. బిల్లుల చెల్లింపుల్లోను అలానే వ్యవహరిస్తున్నారన్నారు. నిబంధనల మేరకు ఇళ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులందరికీ బిల్లులు చెల్లించాలని స్పీకర్ ఆదేశించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, ఏఎంసీ చైర్మన్ బాడాన సునీల్‌కుమార్, తహసీల్దార్ రాంబాబు, హౌసింగ్ పీడీ ఎస్.గణపతి, డీఈ కె.మౌళి, ఏఈ రమణ, అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆస్పత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

**ఎల్.ఎన్.పేట:** ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తరువాత ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఎల్.ఎన్.పేట మండలం తురకపేట గ్రామానికి మంజూరైన పీహెచ్‌సీని శనివారం ప్రారంభించారు. గోపాలమిత్ర కార్యాలయంలో వైద్య సేవలు (పీహెచ్‌సీ) తాత్కాలికంగా అందిస్తారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి, సాధారణ కుటుంబాలకు చెందిన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ వైద్యం అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో డాక్టర్లు రోగుల ఇంటి వద్దకు వెళ్లి 104 వాహనం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందివ్వటంతోపాటు నెల రోజులకు సరిపడా అవసరమైన మందులు ఉచితంగా అందిస్తున్నారని గుర్తుచేశారు. ప్రమాదం జరిగినా, అత్యవసర వైద్యం కావాలన్నా ఆస్పత్రికి తీసుకువెళ్లేందుకు వీలుగా మరిన్ని 108 అంబులెన్స్‌లు సీఎం జగనన్న ఇచ్చారని వివరించారు. తల్లీబిడ్డల అంబులెన్స్‌లు ప్రత్యేకంగా ఉన్నాయన్నారు. పాతపట్నం నియోజకవర్గంలో మెట్టూరు, తురకపేట గ్రామాలకు కొత్తగా ప్రభుత్వ ఆస్పత్రులు మంజూరు చేశారని తెలిపారు. అన్ని వర్గాల వారి మేలు కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసే ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అనూరాధ, తురకపేట ఆస్పత్రి డాక్టర్ లక్ష్మీదీప్, డాక్టర్ నీతు, డీఆర్‌డీఏ డీపీఎం చింతాడ రామ్మోహన్‌రావు, డాక్టర్ సీపాన హేమమోహన్‌రావు, ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, టి.కె.పురం సర్పంచ్ మొదవలస యోగీశ్వరి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పెనుమజ్జి విష్ణుమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు ముద్దాడ లక్ష్మణరావు, లుకలాపు సుధీర్, లోచర్ల మల్లేశ్వరరావు, కొత్తూరు పీఏసీఎస్ అధ్యక్షుడు చింతాడ సూర్యనారాయణ, వైద్య, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా గ్రామ దేవత సంబరాలు

**కొత్తూరు:** మండలంలోని వసప గ్రామంలో చెవిటమ్మ తల్లి అమ్మవారి పండగలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతీ ఐదేళ్లకు ఒకసారి పండగలు నిర్వహిస్తారు. గ్రామంలో తొమ్మిది రోజులు నిర్వహించే పండగలు ఈ నెల 16 తేదీ సిరు మానోత్సవం ఉంటుంది. పండగల సందర్భంగా మొక్కులు చెల్లించిన అనంతరం.. 17న గ్రామంలో భారీ స్థాయిలో విందులు ఏర్పాటుతో పండగలు ముగియనున్నాయి. తొమ్మిది రోజులపాటు గ్రామంలో పలు సాంస్కృతి కార్యక్రమాలతోపాటు పౌరాణిక నాటక ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. గ్రామ దేవతలు ముర్రాటలతో చల్లదనం చేస్తూ ప్రతీరోజు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. పండగలు పురస్కరించుకుని గ్రామాన్ని విద్యుత్ దీపాలతో ఆలంకరించారు. వలస వెళ్లిన కుటుంబాలతోపాటు ఉద్యోగ రీత్య పలు ప్రాంతాల్లో స్థిరపడిన వారు గ్రామానికి చేరుకోవడంతో సందడి నెలకొంది.



విద్యుత్ ఆలంకరణలో వసప

# క్రికెట్ టోర్నీ విజేతగా అయ్యవారిపేట



విజేత జట్టుకు అవార్డులు అందజేస్తున్న నాయకులు, గ్రామస్తులు

**బూర్జ:** మండలంలోని తోటవాడ గ్రామంలో వారం రోజులుగా నిర్వహించిన శేపాన ప్రకాశరావు స్మారక క్రికెట్ టోర్నీ విజేతగా అయ్యవారిపేట జట్టు నిలిచింది. ఫైనల్ మ్యాచ్ శనివారం జరిగింది. తోటవాడ అంబేద్కర్ జట్టుపై అయ్యవారిపేట జట్టు విజయం సాధించింది. విన్నర్ టీమ్‌కు రూ.5 వేలు, ట్రోఫీ, రన్నర్ టీమ్‌కు రూ.2 వేలు, ట్రోఫీ, మ్యాన్ ఆఫ్ ది సిరీస్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మండల సచివాలయ కమిటీ కన్వీనర్ల కో ఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు, బూర్జ మండల జనసేన పార్టీ కన్వీనర్ కె.నాగేంద్ర అందజేశారు. నిర్వాహకులు శేపాన సాయికుమార్, రాజేష్, స్వరూప్, రాజశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కార్పొరేట్‌కు దీటుగా..




పురుషోత్తపురంలో మూలకు చేరిన మరుగుదొడ్లు




పురుషోత్తపురంలో నాడు-నేడు ద్వారా అభివృద్ధి చేసిన మరుగుదొడ్లు (నేడు)

**సరుబుజ్జిలి:** నాడు–నేడు పనుల ద్వారా కార్పొరేట్‌కు దీటుగా నాణ్యతాప్రమాణాలతో పాఠశాలలు సుందరీంచారు. గతంలో వర్షం వస్తే మండలంలోని పురుషోత్తపురం హైస్కూల్ గదులన్నీ నీటితో నిండిపోయేవి. విద్యార్థులకు తాగునీటికి ఇబ్బంది పడేవారు. మరుగుదొడ్ల సదుపాయాలు లేక అవస్థలు పడేవారు. నాడు–నేడు ద్వారా పాఠశాలను అన్ని విధాలా అభివృద్ధి చేశారు.

# కలప అక్రమ రవాణా!



వాహనాల ద్వారా డిపోలకు తరలిపోతున్న కలప

**ఆమదాలవలస రూరల్:** మండలంలో కలప రవాణా అక్రమంగా సాగుతోంది. కలపను టింబర్ డిపోలకు తరలించాలంటే అటవీ, రెవెన్యూ శాఖల నుంచి అనుమతులు తీసుకోవాలి. గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా వాహనాల ద్వారా డిపోలకు యథేచ్ఛగా తరలిస్తున్నారు. టింబర్ డిపోలకు చెందిన యజమానులు గ్రామాల్లో తక్కువ ధరకు కలపను కొనుగోలు చేసి వాటికి ఎటువంటి పన్నులు చెల్లించకుండానే ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ తరలించడం చర్చంశనీయంగా మారుతుంది. గ్రామాల్లో చిన్నపాటి అవసరాల కోసం కలపను వ్యాన్‌ల ద్వారా తరలిస్తే వాటిని అటవీశాఖ అధికారులు పట్టుకుని సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా డిపోలకు తరలిస్తున్న కలపను అధికారులు ఎందుకు సీజ్ చేయడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. అక్రమ కలప రవాణాతోపాటు గ్రామాల్లో ప్రభుత్వ రోడ్డుకు అనుకుని ఉన్న స్థలాల్లో ఉన్న చెట్లను సైతం యంత్రాల ద్వారా ముక్కలు చేసి వాటిని డిపోలకు తరలించుకుపోతున్నారు. అనుమతులు లేకుండా తరలిస్తున్న అక్రమ కలపను పట్టుకోవాలంటే పట్టణాల్లో ఉన్న డిపోలపై అటవీశాఖ అధికారులు దాడులు నిర్వహిస్తే బయటపడుతుందని గ్రామాల్లోని ప్రజలు చెబుతున్నారు. నాగావళి నదీ పరివాహక ప్రాంతమైన ముద్దాడపేట, కొత్తవలస, నిమ్మతొర్లాడ, కొరపాం, దూసి పరిసర ప్రాంతాల్లో నదీ తీరంలో ఉన్న చెట్లను కొందరు అక్రమంగా నరికివేస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. నదీతీరంలో ఉన్న చెట్లు నరికివేయడం వల్ల వర్షాకాలంలో వచ్చే వరదలు గ్రామాల్లోకి వస్తాయని గ్రామస్తులు చెబుతున్నారు. వరదలు గ్రామాల్లోకి రాకుండా చెట్లు కొంత వరకు రక్షణగా ఉంటున్నా వాటిని ఇటుక బట్టీల కోసం నరికివేస్తున్నారని చెబుతున్నారు. వీటిపై రెవిన్యూ అధికారులు దృష్టి సారించి, చెట్లు నరికివేయకుండా తగు చర్యలు తీసుకోవాలని వారంతా కోరుతున్నారు.

### 594 కేసులు పరిష్కారం




లోక్ అదాలత్ నిర్వహిస్తున్న ఇన్‌చార్జి సివిల్ జడ్జి

**నరసన్నపేట:** స్థానిక కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 594 కేసులు పరిష్కారమయ్యాయి. స్థానిక కోర్టు ఇన్‌చార్జి సివిల్ జడ్జి డి. శ్రీభరణి ఆధ్వర్యంలో లోక్ అదాలత్ నిర్వహించారు. 510 పెట్టి కేసులు, వివిధ సెక్షన్ల కింద నమోదైన 84 కేసులు పరిష్కారమయ్యాయి. న్యాయవాదులు, పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

### జంగిల్ క్లియరెన్స్ చేయాలి



సుబ్బపేట వద్ద రహదారికి ఇరువైపులా పొదలు

**సరుబుజ్జిలి:** సవళాపురం జంక్షన్ నుంచి యరగాం వరకు గల ఆర్అండ్‌బీ రహదారిలో జంగిల్ క్లియరెన్స్ చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. రహదారికి ఇరువైపులా గుబురుగా తుప్పలు పేరుకుపోవడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడంలేదన్నారు. దీనివల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అధికారులు స్పందించాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.

### నేడు నేత్ర వైద్య శిబిరం

**నరసన్నపేట:** మండలంలోని చోడవరంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అడపా చంద్రశేఖర్ శనివారం తెలిపారు. శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మోహన్‌బాబు చారటబుల్ ట్రస్టు సహకారంతో ఈ నేత్ర చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కంటి శుక్లాలు తొలగించే శస్త్ర చికిత్సలు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. జెమ్స్ ఆస్పత్రి వారితో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని, స్థానిక ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

# అందుబాటులో పచ్చిరొట్ట విత్తనాలు

**కొత్తూరు:** మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, 50 శాతం రాయితీపై అందజేయనున్నట్లు స్థానిక ఏఓ శ్రీనివాసరావు శనివారం తెలిపారు. మండలానికి 19 క్వింటాళ్ల కట్టెజనుము, 21 క్వింటాళ్ల జీలుగు విత్తనాలు మంజూరు కోసం ప్రతిపాదనలు పంపించినట్లు చెప్పారు. పచ్చిరొట్ట ఎరువులు కావలసిన రైతులు ఆర్‌బీకేలోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలన్నారు. ఆన్‌లైన్‌లో రైతులు తమ పేర్లు నమోదు చేసుకుని విత్తనాల మొత్తాన్ని చెల్లించాలన్నారు. జీలుగు విత్తనాలు కిలో రూ.79 ఉండగా.. 50 శాతం రాయితీపై రూ.39.50 లకు, కట్టె జనుము విత్తనాలు కిలో రూ.84లు ఉండగా.. 50 శాతం రాయితీపై రూ.42లకు విక్రయిస్తున్నట్లు చెప్పారు.

# రక్తదానం.. ప్రాణదానం



రక్త దానం చేస్తున్న దాతలు

**నరసన్నపేట:** రక్త దానానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని విశ్వహిందూ జిల్లా మహిళా ప్రముఖ్ వారణాశి సంతోషి కోరారు. స్థానిక మారుతీనగర్‌లో శనివారం యోగా గురువు పండిట్ రవిశంకర్ జన్మ దినం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. దీంట్లో 16 మంది రక్తదానం చేశారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన సంతోషి రక్తదాన ప్రధాన్యతను వివరించారు. యోగా గురువులు సదాశివుని రవి, వండాన సుప్రజ, ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ వారణాశి సందీప్, శ్రీజ్ఞాన జ్యోతీ స్కూల్ ప్రిన్సిపాల్ రామారావు, ముచ్చేటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్తంగా

### సమతా సమ్మేళన్ విజయవంతం చేయాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సమరసత వేదిక ప్రతినిధులు

**నరసన్నపేట:** జిల్లా కేంద్రంలో జూన్ 25న నిర్వహించనున్న సమతా సమ్మేళన్ కార్యక్రమం విజయవంతం చేయాలని స్థానిక సామాజిక సమరత వేదిక రాష్ట్ర శాఖ ప్రతినిధి పెంటా ఆటకేశం కోరారు. ఈ మేరకు శనివారం ఈ కార్యక్రమానికి చెందిన పోస్టర్‌ను నరసన్నపేటలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన బలహీన వర్గాలకు, నిమ్న జాతులకు అందించిన సేవలను గుర్తు చేస్తూ ఈ కార్యక్రమం 25న నిర్వహించనున్నట్లు తెలిపారు. సామాజిక సమరసత వేదిక రాష్ట్ర స్థాయి ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. స్థానిక అధ్యక్షుడు సదాశివుని కృష్ణ, ప్రతినిధులు చింతు రామారావు, కె.ఎల్.ఎన్.మూర్తి, పి.తవిటినాయుడు, వెంకటరమణ, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం**

**ఆమదాలవలస:** 33/11 కేవీ ఆమదాలవలస సబ్ స్టేషన్ పరిధిలో గల 11 కేవీ టౌన్ ఫీడర్–1 పరిధిలో గల శ్రీకాకుళం నుంచి ఆమదాలవలస రోడ్డు వెడల్పు కారణంగా ఆదివారం విద్యుత్ స్తంభాలు వేయనున్నారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపియేనున్నామని ఆ శాఖ ఈఈ ఎస్.భయ్యన్నాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నందగిరిపేట, సనపలవానిపేట, నాదానపురం, కంచరాపువానిపేట, లంకాం రైస్ మిల్ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.

**మజ్జిగ పంపిణీ**

**ఆమదాలవలస:** ఆమదాలవలస ఆర్టీసీ బస్టాండ్‌లో ఎండ తీవ్రత దృష్ట్యా ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు శనివారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పార్శిల్ ఏజెంట్ రవి, సూరిబాబు, పాట్నూరు కిరణ్‌కుమార్ దీనికి సంబంధించిన నిధులు అందించినట్లు ఆర్టీసీ అధికారులు, సిబ్బంది తెలిపారు.

### క్యాన్సర్‌పై అప్రమత్తం



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ మోహన్‌రావు, తదితరులు

**ఆమదాలవలస:** క్యాన్సర్ వ్యాధిపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ తమ్మినేని మోహన్‌రావు సూచించారు. ఆమదావలస పట్టణంలోని గేటు ప్రాంతంలో విశాఖపట్నం కేజీహెచ్ క్యాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరంలో పాల్గొని 70 మందికి వైద్య పరీక్షలు చేశారు. ప్రస్తుతం క్యాన్సర్‌లో వివిధ రకాల వ్యాధుల ద్వారా లక్షణాలు కనిపిస్తున్నాయన్నారు. ముఖ్యంగా జీర్ణకోశానికి సంబంధించి పుండ్లు, విరోచనంలో రక్తం బంకగా పడటం, స్త్రీలలో అధికంగా రక్తస్రావం, థైరాయిడ్ గ్రంధివాపులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.